ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

శుక్రవారం, జులై 03, 2026

బతుకమ్మ కుంటల ఓటర్ల హడావుడి..

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 3: ఓటర్ లిస్టుల పేర్లు కరెక్ట్‌గా ఉన్నాయా లేదా అని చూసేందుకు నడుస్తున్న స్పెషల్ సర్వేల భాగంగా.. ఇయ్యాల బతుకమ్మ కుంట సాయి మధురానగర్‌లోని బూత్ నంబర్ 60లో గట్టి కార్యక్రమం జరిగింది. ఈ ముచ్చట తెలుసుకున్న తాజా మాజీ కార్పొరేటర్ పద్మ వెంకట రెడ్డి అక్కడికి విచ్చేసి, బూత్ లెవెల్ ఆఫీసర్‌తో కలిసి లోకల్ జనాలకు 'సర్ ' పత్రాలను చేతులారా అందించింది. ఈ సందర్భంగా పద్మక్క మాట్లాడుతూ.. ఇగో భాయ్.. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా పేరు నమోదు చేసుకున్నారు. ఒకవేళ మీ ఓటర్ కార్డులో ఏమైనా తప్పులు ఉంటే గిప్పుడే సరిచేసుకోవాలె, అస్సలు లైట్ తీసుకోవద్దు" అని వారికి చెప్పింది. ఈ కార్యక్రమంల జమ్మిచెట్టి బాలరాజ్, చంద్రమోహన్, ఆర్‌బీఐ రమేష్, కోట్ల సంతోష్ కుమార్, నిరంజన్, యాదగిరి, హేమంత్‌తో పాటు కాలనీలు మస్తు సంఖ్యలో వచ్చి తమ ఓటు ముచ్చట్లను చూశారు.

పద్మక్క చేతుల మీదుగా 'సర్'పేపర్లు పంపిణీ!

మారబోతున్న భాగ్యనగరం.. 'మూసీ'నదికి అదిరిపోయే కొత్త లుక్.. 2

అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం - భారీ వర్షంలోనూ భక్తుల సందడి - యాత్రికులకు మోదీ లేఖ 2



'ఫేక్ న్యూస్ ఆపండి- డైట్ కోక్ తాగండి'- వైరల్‌గా డాక్టర్ ట్రంప్ ఏఐ వీడియో 3

అవ్వకు 72.. పోరనికి 22 ఏండ్లు..వీళ్ల లవ్ స్టోరీ నెట్టింట రచ్చ రంబోలా! 3

అంబర్‌పేటలో 'బోర్లు' పోస్తలేవు..

వానాకాలమైనా నీళ్లోస్తలేవు!

- గతేడాది కురిసింది గట్టిగనే.... కానీ ఇంకింది సున్నానే!
- భూగర్భ జలాలు ఖాళీ.. మున్ముందు నీళ్ల పంచాయితీ గ్యారెంటీ!
- గ్రౌండ్ వాటర్ రిపోర్టుతో జనం గుండెల్లో రైళ్లు.. మొద్దు నిద్రలో సార్లు!



ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 3:

సిటీల ఇప్పుడిప్పుడే వానలు షురూ అయ్యాయి. ఆకాశం దిగొచ్చి గట్టిగనే దంచికొడుతోంది. కానీ ఏం లాభం.. భూమి గొంతు మాత్రం ఎండిపోయే ఉన్నది. మొన్నటి దాకా ఎండ దెబ్బకు అల్లాడిన జనం, ఇప్పుడు వానలొచ్చినా 'బోర్లు' అడుగంటి పోవడంతో తలలు పట్టుకుంటున్నారు. ముఖ్యంగా అంబర్‌పేట ఏరియాలో నీళ్ల తిప్పలు ఇప్పట్లో తీరేటట్టు కనిపించలేవు. ఎండకాలంల బోర్లు ఎండిపోయి గుక్కెడు నీళ్ల కోసం జనం పడ్డ పాట్లు అన్నీ ఇన్నీ కావు. ప్రైవేటు నీటి ట్యాంకర్ల చుట్టూ తిరిగి జేబులు ఖాళీ చేసుకున్నరు. తీరా ఇప్పుడు వానాకాలం వచ్చిందా.. మళ్లీ అదే కరువు కథ రిపీట్ అవుతుండటంతో జనం కలవరపడుతున్నారు.

రిపోర్ట్ చూస్తే 'ప్రాణం' లేచిపోవాల్సిందే!

పోనీ ఇదంతా మన భ్రమ అనుకుంటామా అంటే.. కాదు.. సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ ఇచ్చిన లేటెస్ట్ రిపోర్ట్ చూస్తే సిటీ జనాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. వానలు పడుతున్నా అండర్ గ్రౌండ్ వాటర్ లెవెల్స్ ఘోరంగా పడిపోయినట్లు తాజా లెక్కలు చెబుతున్నాయి. నగరంతో సిటీలో నీటి మట్టం ఏకంగా 2.5 మీటర్లు కిందకు పడిపోయింది. అంటే భూమి లోపల నీళ్ల నిల్వలు నిలువునా ఖాళీ అయిపోతున్నాయన్నమాట. మున్ముందు ఈ నీళ్ల పంచాయితీ ఎటు పోయి ఎటు దారితీస్తుందోనని జనం గుసగుసలాడుతున్నారు.

కాంక్రీట్ జంగల్ ఎఫెక్ట్.. పర్యావరణ ప్రేమికుల లెక్చర్లు!

ఇదంతా ఎందుకు జరుగుతుందబ్బా అని ఆరా తీస్తే.. మన సిటీ కాస్త 'కాంక్రీట్ జంగల్' గా మారిపోవడమే కారణమని పర్యావరణ ప్రేమికులు లెక్చర్లు దంచుతున్నారు. ఎక్కడ చూసినా రోడ్లు, బిల్డింగులు, సిమెంట్లు తప్ప మట్టి ముక్క కనిపిస్తే కదా నీళ్లు ఇంకడానికి.. కురిసిన వాన నీళ్లన్నీ రోడ్లు మీదుగా డ్రైనేజీల్లోకి కొట్టుకుపోతున్నాయి తప్ప.. భూమి గొంతు తడపడం లేదు. వాటర్ హార్వెస్టింగ్ గుంతలు (ఇంకుడు గుంతలు) కంటి తుడుపుగా మారే తప్ప, భూగర్భ జలాలను పెంచడానికి ఎక్కడా సరిగ్గా పనికొస్తలేవని పర్యావరణ నిపుణులు తలలు బాదుకుంటున్నారు.

అధికారులు ఇంకా 'మొద్దు నిద్ర'లోనేనా?

పరిస్థితి ఇంత ఘోరంగా తయారైతే, మన అధికారులు ఇంకా మొద్దు నిద్రలోనే ఉన్నారని లోకల్ జనం అనుకుంటున్నారు. గ్రౌండ్ వాటర్ పడిపోతుంటే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం గానీ, ఇంగుడు గుంతల మీద నిఘా పెట్టడం గానీ అస్సలు పట్టించుకుంటలేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు పట్టించుకోకుండా జనాలు ఇప్పుడు మున్సిపల్ నీళ్ల వైపే చూస్తున్నారు. నల్లా నీళ్లు రోజు విడిచి రోజు సరిగ్గా రాకపోతే, మున్ముంది నీళ్ల కోసం మళ్లీ కొట్లాటలు తప్పవని అంబర్‌పేట వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నిద్ర లేవకపోతే.. రాబోయే రోజుల్లో సిటీలో నీళ్ల కోసం పెద్ద యుద్ధమే నడుస్తట్టుంది.

బాపూనగర్‌లో 'ఎస్ఐఆర్' సెంటర్ షురూ..

ఓట్ల ఫారాలు కరెక్ట్‌గా నింపాలన్న ఎమ్మెల్యే కాలేరు సారు!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 3:

అంబర్ పేట బాపూనగర్‌లో బీఆర్ఎస్ లీడర్ మల్లికార్జున్ యాదవ్ ఆధ్వర్యంలో పెట్టిన ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియ సహాయ కేంద్రాన్ని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సారే స్వయంగా స్టార్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అక్కడకొచ్చిన జరంత మంది పబ్లిక్‌తో ముచ్చటించి, ఎన్యూమరేషన్ ఫారాలు ఎట్లా నింపాలో దగ్గరుండి మరీ అవగాహన కల్పించిండ్రు. జనాలు ఫారాలు నింపేటప్పుడు పడుతున్న తిప్పలను అడిగి తెలుసుకొని, వాటికి మస్తు సొల్యూషన్స్ చెప్పిండ్రు.ఆ తర్వాత ఎమ్మెల్యే సారు మాట్లాడుతూ..."మన బీఎల్వోలు, బీఎల్ఏలు అందరూ కలిసికట్టుగా పబ్లిక్‌కు ఫారాల ఇచ్చిండ్రు కానీ.. వాటిని ఫుల్ డీటెయిల్స్‌తో, ఒక్క తప్పు కూడా నింపాలె. అటు ఇటుగా నింపితే మాత్రం ఓటు హక్కు గల్లంతయ్యే ఛాన్స్ ఉంది, జాగ్రత్త.. అందుకే ప్రతి ఒక్కరూ రెస్పాన్సిబిలిటీగా ఈ ఫారాలు నింపి టైంలోపట సబ్మిట్ చేస్తే చాయాలని చెప్పిండు... ప్రజాస్వామ్యంలో ఓటనేది మస్తు కిరాక్ ఆయుధమని, అర్హత ఉన్నోళ్లంతా ఓటర్ లిస్టులో పేరు ఉండేలా చూసుకోవాలని పిలుపునిచ్చిండ్రు.

ఈ లొల్లిల బీఆర్ఎస్ సీనియర్ లీడర్లు కాలేరు మణికాంత్, సింగజోగి శ్రీనివాస్, కే. సింహాచలం, బండారం అనిల్ గౌడ్, నరసింహ చారి, మొహమ్మద్ అమీర్, మహమ్మద్ ఫెరోజ్, వెంకటేష్, రాహుల్ ముదిరాజ్, అక్షయ్ కుమార్, మొహమ్మద్ ఇబ్రహీం, ఇమ్రాన్, హరీష్, అఖిల్ ముదిరాజ్ సందడి చేశారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల జాతర..

40 మందికి పైసలొచ్చినయ్: ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్..!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 3: గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సారు చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ జరిగింది. పైసల ఇబ్బందుల్లో ఉండి మెడికల్ బిల్లుల కోసం అప్లై చేసుకున్న 40 మంది లబ్ధిదారులకు కలిపి.. మొత్తం రూ. 13,67,500 విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంచిపెట్టిండ్రు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పబ్లిక్‌తో ముచ్చటిస్తూ...పైసల తిప్పలతో బాధపడే పేద కుటుంబాలకు మన ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు టైమ్‌కు అందేలా మేం ఎప్పుడూ కష్టపడుతూనే ఉంటాం. రూపాయి వృథా కాకుండా పేదోడికి అందాలన్నదే మా టార్గెట్ అని ఖరాఖండిగా చెప్పారు. చెక్కులు అందుకున్న జనాలు.. కష్టకాలంలో సర్కార్ సాయం చేయడంపై మస్తు ఖుషీ అవుతూ ఎమ్మెల్యే సారుకు థాంక్స్ చెప్పిన్రు.



అలీకేఫ్ చౌరస్తాల జర్నలిస్టుల గట్టి మీటింగ్..

పనులన్నీ పక్కనబెట్టి రావాలంటున్న సోమన్న!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 3:

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ గట్టి మీటింగ్‌కు రెడీ అయింది. రేపు (శనివారం 4వ తేదీన) అంబర్‌పేట్ అలీకేఫ్ చౌరస్తాలో ఉన్న పద్మావతి డీపీ రెడ్డి హాల్ హాల్ లో రాష్ట్రస్థాయి జనరల్ బాడీ మీటింగ్ జరగబోతుంది. ఈ ముచ్చటపై ఫెడరేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ మామిడి సోమయ్య ఒక్కటే చెప్తున్నారు.. "ఇగో భాయ్, ఈ మీటింగ్ మస్తు ఇంపార్టెంట్. స్టేట్ కో-కన్వీనర్లు, పాత ఆఫీస్ బేరర్లు, జిల్లా ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, నేషనల్, స్టేట్ కౌన్సిల్ మెంబర్లు.. ఇలా లీడర్లంతా మీకు ఎంత పనున్నా సరే అవి పక్కనబెట్టి హాజరుకావాలి" శనివారం పొద్దుగాల 10 గంటల కల్లా అందరూ హాల్‌లో ల్యాండ్ అయిపోవాలని కోరిండు.

స్టేట్ వైడ్‌గా మన ఫెడరేషన్ పరిస్థితి ఏందీ.. ఎట్ల నడుస్తుంది.. అనేదానిపై ఫుల్ డిస్కషన్ తో పాటు జిల్లా కోర్టు, హైకోర్టులలో మనం వేసిన కేసుల కథ యాందాక వచ్చింది.. వాటి స్టేటస్ ఏందనే దానిపై లీగల్ అనాలిసిస్ కూడా ఉంటదని సోమన్న చెప్పిండు...ఇక జిల్లాలో మెంబర్‌షిప్‌లు ఎంతవరకు వచ్చాయి..

మిగిలిన జిల్లాల మహాసభలు ఎప్పుడు పెట్టాలనే దానిపై కూడా ప్లానింగ్ చేస్తమన్నడు...లేట్ చేయకుండా అందరూ టైంకి రావాలని సోమయ్యన్న (ఫోన్: 9100933723) ఖరాఖండిగా చెప్పారు. భోజన వసతి కూడా ఉంటుంది కాబట్టి దోస్తులంతా గట్టిగ వచ్చేసేయుండ్రి మరి..

అంబర్‌పేట జోష్..

నల్లపోచమ్మ గుడిల దత్తన్న పూజలు..

గల్లీల పండగ వాతావరణం!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 03: మన అంబర్‌పేట డివిజన్ నరేంద్ర నగర్ అన్నపూర్ణ కాలనీలో నిన్న గల్లీ దోస్తులంతా కలిసి మస్తు హడావుడి చేశారు. కాలనీల కొత్తగ కట్టిన శ్రీ నల్లపోచమ్మ నూతన దేవస్థానం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గట్టిగ నడిచింది. ఈ పండగ లాంటి ప్రోగ్రామ్‌కి మన హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముచ్చటగా విచ్చేసిర్రు. గుడికి రాంగనే అందరూ దత్తన్నకు శాలువా కప్పి వెల్‌కమ్ చెప్పి, పూజ కార్యక్రమంలో కూర్చోబెట్టిర్రు. అమ్మవారికి దత్తన్న ప్రత్యేక పూజలు చేసి, కాలనీ వాళ్లంతా చల్లగుండాలని మొక్కుకున్నారు.ఈ దైవ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు బి. కైలాస్ సింగ్, బి. దీపక్ సింగ్, బి. సేవక్ సింగ్, అజయ్ సింగ్ ముందడుగు వేసి అన్ని పనులను దగ్గరుండి చూసుకున్నారు. వీళ్లతో పాటే మన నాయకులు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడెల్లి అజయ్ కుమార్, రమేష్ యాదవ్, రవీందర్ గౌడ్, నర్సింగ్ యాదవ్, అంబర్‌పేట డివిజన్ ప్రెసిడెంట్ నరేష్ గౌడ్, సరోజినితో పాటు కాలనీ నాయకులు, భక్తులు భీభత్సంగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నరు.



నల్లపోచమ్మ గుడిల ఎమ్మెల్యే కాలేరు హడావుడి..

గల్లీల పూజలు గట్టిగ జరిగినయ్!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 3: మన అంబర్‌పేట్ డివిజన్ నరేంద్ర నగర్‌లో జరిగిన శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన పండగకు గల్లీ అంతా ఒక్కటైంది. ఈ ముచ్చటైన మన అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, తాజా మాజీ కార్పొరేటర్ ఈ. విజయ్ కుమార్ గౌడ్ గెస్టులుగా వచ్చి స్పెషల్ పూజలు చేశారు. గత మూడు రోజుల నుంచి గుడిల హోమాలు జరుగుతున్నాయి, ఇవాళ కరెక్ట్ టైంకి అమ్మవారి విగ్రహాన్ని మస్తుగ ప్రతిష్టించారు. గుడికి వచ్చిన ఎమ్మెల్యేని, మాజీ కార్పొరేటర్‌ని ఆలయ నిర్వాహకులు శాలువాలు కప్పి గట్టిగ సన్మానించారు. ఈ పూజల హడావుడిలో బీఆర్ఎస్ సీనియర్ లీడర్లు లింగారావు, మల్లేష్, మహేష్ ముదిరాజ్, శ్రీకాంత్‌లు పాల్గొన్నరు.



చెక్కులొచ్చినయ్ భాయ్..! సిద్ధార్థ ముదిరాజ్ ఆఫీస్‌ల సీఎంఆర్ఎఫ్ సందడి!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 3: మన అంబర్‌పేట గల్లీల ఆపదలో ఉన్నోళ్లకు సీఎం రిలీఫ్ ఫండ్ రూపంలో గట్టి భరోసా దొరికింది. అంబర్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ సిద్ధార్థ ముదిరాజ్ చొరవతో, మన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సారు సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఇయ్యాల లబ్ధిదారులకు అంద చేశారు. సిద్ధార్థ ముదిరాజ్ తన ఆఫీస్‌లో స్పెషల్ ప్రోగ్రామ్ పెట్టి.. అంబర్‌పేట్‌కు చెందిన బండి సుధా దేవి, శ్రీకాంత్, రాజేష్‌లకు ఈ చెక్కులను చేతులారా ఇచ్చారు. టైంకి పైసల చెక్కులు చేతికి అందడంతో లబ్ధిదారులు ఫుల్ ఖుషీ అవుతున్నారు.. సిద్ధార్థ అన్నకు, ఎమ్మెల్యే సారుకు గట్టిగ థాంక్స్ చెప్పిన్రు. ఈ ముచ్చటల హడావుడిలో బీఆర్ఎస్ సీనియర్ లీడర్లు లవంగు ఆంజనేయులు, ఆకుల మల్లేష్, సింగ జోగి శ్రీనివాస్, విజయ్ ముదిరాజ్, సూరి, కాశి రెడ్డి ఉన్నరు.

తిరుమల నెక్స్ట్ లెవెలే..

సీఎం చంద్రబాబును మెచ్చుకున్న పెరిక సురేష్..!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 3: మన తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తుల కోసం చేస్తున్న పనులు మస్తుగున్నాయని, దేశానికే తిరుమల ఒక రోల్ మోడల్ అని 'నమో వందే గో మాతరం' ఫౌండర్ పెరిక సురేష్ ఖతర్నాక్‌గా మెచ్చుకున్నారు. ఇదే ముచ్చట చెప్తూ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును కలిసి స్పెషల్ థాంక్స్ చెప్పారు.ఏఐ కెమెరాలు, క్రౌడ్ మేనేజ్‌మెంట్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వాడడం, ఫేషియల్ రికగ్నిషన్ పెట్టడం కిరాక్ ఉందన్నరు. దీనివల్ల భక్తులు లైన్లలో గంటల తరబడి వేచి ఉంటే తిప్పలు తప్పుతై అన్నడు.. అచ్యుతం, శ్రీపథం లాంటి పెద్ద వసతి గృహాలు, డిజిటల్ లగేజ్ ట్రాకింగ్, ఫ్రీ అన్నప్రసాదం, ఎన్ఆర్ఐల కోసం సుపథం దర్శనం సమయం 90 రోజులకు పెంచడం తోపు నిర్ణయాలని, పర్యావరణం కోసం ఎలక్ట్రిక్ బస్సులు కూడా నడుపుడు బాగుందన్నడు.దేవునిపై భక్తుల నమ్మకం ఏ రేంజ్‌లో ఉందో హుండీ కలెక్షన్లు చూస్తేనే అర్థమవుతోందని తెలిపిండు.మొత్తానికి తిరుమలను వరల్డ్ క్లాస్ స్పిరిచువల్ హబ్గా మారుస్తున్నారని సురేష్ ఫుల్ ఖుషీ అయ్యిండు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/
జనరల్ న్యూస్
శుక్రవారం, జులై 03, 2026

ఐటీ, ఫార్మా షేర్ల జోరు.. లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 3: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నేడు లాభాలతో ముగిశాయి. ఐటీ, రియల్టీ, ఫార్మా రంగాల షేర్లలో బలమైన కొనుగోళ్ల మద్దతుతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో పయనించాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 262.79 పాయింట్లు (0.34శాతం) లాభపడి 77,763.91 వద్ద స్థిరపడింది. మరోవైపు నిఫ్టీ 95.15 పాయింట్లు (0.39శాతం) పెరిగి 24,270.85 వద్ద నిలిచింది.

నిఫ్టీలో హెచ్‌సీఎల్‌టెక్, మ్యాక్స్ హెల్త్‌కేర్, అపోలో హాస్పిటల్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ రియల్టీ సూచీ అత్యధికంగా రాణించగా, ఐటీ, ఫార్మా, హెల్త్‌కేర్ సూచీలు కూడా లాభాల్లో ట్రేడ్ అయ్యాయి.అయితే, నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.19 శాతం నష్టపోగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.04 శాతం స్వల్పంగా పెరిగింది. మరోవైపు నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ అత్యధికంగా నష్టపోయి మార్కెట్ సెంటిమెంట్‌ను బలహీనపరిచింది.అమెరికా కార్మిక మార్కెట్ డేటా సానుకూలంగా రావడం, ప్రపంచ వ్యాప్తంగా వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉందన్న అంచనాలతో గ్లోబల్ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు అందాయని విశ్లేషకులు తెలిపారు.

అప్పుల లెక్కల్లో పొంతన లేదు..

మంత్రి చెప్పింది ఒకటి..
సీఎం చెప్పింది మరొకటి: హరీశ్ రావు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 3: రాష్ట్ర అప్పుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందని, ప్రభుత్వ పెద్దల మధ్యే లెక్కల్లో పొంతన లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. సంగారెడ్డిలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధ్యక్షతన 'ఎస్ఐఆర్'పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రం చేసిన అప్పు రూ. 1,77,058 కోట్లు అని మంత్రి జూపల్లి కృష్ణారావు స్వయంగా తనకు లేఖ రాశారని తెలిపారు. అయితే, ఇదే అంశంపై నాలుగు నెలల క్రితం అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం చేసిన అప్పు రూ. 3,45,294 కోట్లు అని చెప్పారని ఆయన గుర్తుచేశారు.ఒకే ప్రభుత్వంలోని మంత్రి ఒక లెక్క, ముఖ్యమంత్రి మరో లెక్క చెప్పడం గందరగోళానికి దారితీస్తోందని హరీశ్ రావు అన్నారు. అప్పుల విషయంలో ప్రభుత్వ పెద్దలు పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ లెక్కల్లో ఏది నిజమో ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మారబోతున్న భాగ్యనగరం..
'మూసీ'నదికి అదిరిపోయే కొత్త లుక్..

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 3: హైదరాబాద్ మహానగర ముఖచిత్రాన్ని మార్చేలా ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. భవిష్యత్తు సవాళ్లు, వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని ఏకంగా లక్షన్నర క్యూసెక్కుల గరిష్ఠ వరద ప్రవాహాన్ని సైతం తట్టుకునేలా మూసీ నది డిజైన్లను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టు తొలి దశ పనుల అంచనాలు, నిధుల సమీకరణ, అమలు విధానంతో కూడిన సమగ్ర నివేదికను పురపాలక శాఖ ఇటీవల మంత్రివర్గానికి సమర్పించింది.

మూసీ పునరుజ్జీవన తొలి దశ పనుల కోసం ప్రాథమికంగా రూ.7,345 కోట్ల అంచనా వ్యయాన్ని నిర్ణయించారు. అయితే ఇందులో భూసేకరణకు అయ్యే ఖర్చులను చేర్చలేదు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధుల్లో సింహభాగాన్ని, అంటే దాదాపు రూ.4,500 కోట్లను అంతర్జాతీయ ఆర్థిక సంస్థ అయిన ఆసియా అభివృద్ధి బ్యాంకు నుంచి రుణ రూపంలో సమీకరించాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది.

మిగిలిన రూ.2,845 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం రాబోయే రెండేళ్ల బడ్జెట్‌లో విడతల వారీగా విడుదల చేయాలని ప్రతిపాదించింది. ఒకవేళ నిధుల కొరత ఏర్పడితే, మూసీ అభివృద్ధి సంస్థ పరిధిలోని ప్రభుత్వ భూముల విక్రయం లేదా లీజింగ్ ద్వారా సమీకరించే అవకాశాలను కూడా పరిశీలిస్తున్నారు..మొత్తం 55 కిలోమీటర్ల మేర సాగే ఈ మూసీ కారిడార్ అభివృద్ధిని ప్రభుత్వం రెండు దశల్లో పూర్తి చేయనుంది. ఇందులో భాగంగా తొలి దశలో అత్యంత కీలకమైన 21 కిలోమీటర్ల మేర పనులను ప్రారంభించనున్నారు. హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు ఉన్న 9.2 కిలోమీటర్లు, అలాగే ఉస్మాన్‌సాగర్, గండిపేట నుంచి బాపూఘాట్ వరకు ఉన్న 11.8 కిలోమీటర్ల పరిధిని మొదటి విడతలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతారు.



రూ.8.21 లక్షల కోట్లు అప్పులు చేసింది మీరు కాదా?

- కేసీఆర్, హరీశ్ రావులకు భట్టి కౌంటర్ ఎటాక్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 3: రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాజీ మంత్రి హరీశ్ రావు అసత్య ప్రచారం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము చేసిన అప్పులను, అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకే కేటీఆర్, హరీశ్ రావు ఇద్దరూ ప్రజా ప్రభుత్వంపై ఎదురుదాడికి దిగుతున్నారని మండిపడ్డారు. సింగరేణి సంస్థను బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు సంక్షోభంలోకి నెట్టిందని భట్టి విక్రమార్క ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు సింగరేణి ప్రాంతాల్లో తిరుగుతూ మళ్లీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు. సింగరేణి నుంచి కేజీ బొగ్గు కూడా బయటకు వెళ్లే అవకాశం లేదని చెప్తూనే గతంలో జరిగిన బొగ్గు మాయం ఆరోపణలపై తాము సీరియస్‌గా ఉన్నామని మంత్రి స్పష్టం చేశారు.

భారత్ రక్షణ మరింత పటిష్ఠం..

రూ.52 వేల కోట్లతో ఆయుధాల కొనుగోళ్లకు గ్రీన్ సిగ్నల్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 3: భారత సాయుధ దళాల సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) సమావేశంలో సుమారు రూ.52 వేల కోట్ల విలువైన రక్షణ కొనుగోళ్లకు ఆమోదం లభించింది.భారత సైన్యం కోసం యాంటీ డ్రోన్ ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ వ్యవస్థ 'ఆకాశ్ తరంగ్', మ్యాన్ పోర్టబుల్ యాంటీ ట్యాంక్ గైడెడ్ మిసైళ్లు, మీడియం రేంజ్ 'సర్ఫేస్ టు ఎయిర్' మిసైల్ వ్యవస్థ, వెరీ షార్ట్ రేంజ్

ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు, ట్యాంకులకు యాక్టివ్ ప్రొటెక్షన్ సిస్టమ్, జెట్ ఆధారిత కమికాజే డ్రోన్ వ్యవస్థ కొనుగోళ్లకు ఆమోదం లభించింది.నౌకాదళం కోసం మల్టీ ఇన్‌ఫ్లుయెన్స్ గ్రౌండ్ మైన్స్, నౌకల నుంచి ప్రయోగించే మానవరహిత వైమానిక వ్యవస్థలకు, ఎలక్ట్రిక్ ప్రొపల్షన్ వ్యవస్థల పరీక్షా కేంద్రం ఏర్పాటుకు అనుమతి ఇచ్చారు. దీంతో సముద్ర నిఘా, శత్రు కదలికల పర్యవేక్షణ సామర్థ్యం పెరుగుతుందని ప్రభుత్వం తెలిపింది.వాయుసేన కోసం 'ఫిక్స్‌డ్ వింగ్ హై ఆల్టిట్యూడ్ సూడో శాటిలైట్' కొనుగోలుకు కూడా డీఏసీ ఆమోదం తెలిపింది. దీని ద్వారా దీర్ఘకాలిక నిఘా, ఇంటెలిజెన్స్, టెలికమ్యూనికేషన్, రిమోట్ సెన్సింగ్ సామర్థ్యాలు మరింత బలోపేతం కానున్నాయి. ఈ కొనుగోళ్లతో మూడు దళాల యుద్ధ సన్నద్ధత, సరిహద్దుల భద్రత, ఆధునిక సాంకేతిక సామర్థ్యాలు మరింత పెరుగుతాయని రక్షణ శాఖ వెల్లడించింది.

పోలీసులతో అరెస్ట్ చేయించేంత పిరికివాళ్లం కాదు

- మంత్రి పొన్నం ప్రభాకర్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 3: చర్చకు సై అని.. పోలీసులతో అరెస్ట్ చేయించేంత పిరికివాళ్లం తాము కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గన్ పార్క్ వద్దకు రమ్మని, ఆ తర్వాత ఫోన్ లిఫ్ట్ చేయలేదని హరీష్ రావు ఆరోపిస్తున్నారన్నారు. గన్ పార్క్ వద్దనున్న గోషా మహల్, మలక్ పేటలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఉంటే.. అక్కడికి వెళ్లామని తెలిపారు. పదే పదే తాము ఫోన్ లిఫ్ట్ చేయలేదంటున్న హరీష్ రావు... ఆయనే రాహుల్ కు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేస్తారా? అని ప్రశ్నించారు. పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ లు కిందిస్థాయి నుంచి వచ్చిన వ్యక్తులని తెలియదా అని నిలదీశారు. పదేళ్లుగా బీఆర్ఎస్ తో కుమ్మక్కై లాభపడిన చెంచా గాళ్లు వచ్చి.. ఏది చెప్తే అది నమ్మి ఇష్టానుసారం మాట్లాడితే చెల్లదన్నారు. గురుకులాల్లో మొత్తం టెండర్లు రూ.1142 కోట్లు అయితే.. రూ.2 వేల కోట్ల స్కామ్ ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. చేతిలో పేపర్లు పట్టుకుని తిరిగినంత మాత్రాన ప్రతిపక్షాల ఆరోపణలు నిజమైపోవన్నారు. విద్యార్థుల భవిష్యత్ బాగుండాలనే గురుకులాలను సెంట్రలైజ్ చేశామని తెలిపారు.

అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం

- భారీ వర్షంలోనూ భక్తుల సందడి
- యాత్రికులకు మోదీ లేఖ

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 3:

హర్ హర్ మహాదేవ్ నామస్మరణ మధ్య అమర్‌నాథ్ యాత్ర శుక్రవారం లాంఛనంగా ప్రారంభమైంది. దక్షిణ కశ్మీర్ హిమాలయాల్లో 3,880 మీటర్ల ఎత్తులో కొలువైన పవిత్ర మంచులింగాన్ని దర్శించు కునేందుకు యాత్రికుల తొలి బృందం బాల్టాల్, నున్‌వాన్ బేస్ క్యాంపుల నుంచి బయలుదేరింది. వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులు ఎంతో ఉత్సాహంగా తమ ప్రయాణాన్ని మొదలుపెట్టారు. గురువారం 4,809మంది యాత్రికులతో కూడిన మొదటి బృందాన్ని జమ్ములోని భగవతినగర్ బేస్ క్యాంప్ వద్ద లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా జెండా ఊపి ప్రారంభించారు. మధ్యాహ్నానికి కశ్మీర్ లోయకు చేరుకున్న ఈ బృందానికి స్థానికులు, అధికారులు స్వాగతం పలికారు. వారు నేరుగా గుహ వద్దకు చేరుకుని సహజసిద్ధంగా ఏర్పడిన మంచు లింగాన్ని దర్శించుకుంటారు.ఇదిలా ఉండగా, యాత్ర ప్రారంభమైన తొలిరోజే భారీ వర్షం కురుస్తోంది. వర్షం నీటికి కొండ మార్గాలు జారుడుగా మారడంతో పైకి వెళ్లేందుకు భక్తులు ఇబ్బందులు పడ్డారు. అయినప్పటికీ, భక్తుల ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. ప్రతికూల వాతావరణాన్ని సైతం లెక్క చేయకుండా మంచు లింగ దర్శనం కోసం ముందుకుసాగుతున్నారు. అయితే, భక్తులకు ఇబ్బంది కలగకుండా భద్రతా బలగాలు, సహాయక బృందాలు అప్రమత్తతతో వ్యవహరిస్తున్నాయి. అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమవుతున్న సందర్భంగా భక్తులకు ప్రధాని మోదీ లేఖ

రాశారు. యాత్రను చేపట్టనున్న భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.

అలాగే ఈ యాత్రను గొప్ప భాగ్యంగా అభివర్ణించారు. భక్తులు పరిపూర్ణనమైన భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణ, జాతీయ భద్రతా భావంతో ఈ యాత్రను చేపట్టాలని కోరారు.

చాలా బాధగా ఉంది

దోషులను కఠినంగా శిక్షించాలి' : ఆర్ఎస్ఎస్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 3: అయోధ్య రామ మందిరం విరాళాల హుండీల్లో చోరీ ఘటనపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తొలిసారిగా స్పందించింది. ఈ ఘటనను అత్యంత బాధాకర మైనదిగా పేర్కొన్న ఆర్ఎస్ఎస్- దోషుల్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసింది. అలాగే ఆలయ నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మరింత బలోపేతం చేయాలని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టుకు సూచించింది. దిల్లీలో శుక్రవారం రోజు ఆర్ఎస్ఎస్ సర్ కార్యవాహ్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబలే విడుదల చేసిన ప్రకటనలో- 'అయోధ్యలో నిర్మించిన శ్రీరామ జన్మభూమి రామ మందిరం తరతరాలుగా కోట్లాది మంది హిందువులు చేసిన త్యాగాలు, పోరాటాలు, భక్తి ఫలితంగా రూపుదిద్దుకున్న విశ్వాసానికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు.

'ఫేక్ న్యూస్ ఆపండి- డైట్ కోక్ తాగండి'

- వైరల్‌గా డాక్టర్ ట్రంప్ ఏఐ వీడియో



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 3: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఏఐ సాయంతో రూపొందించిన వీడియోతో సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారారు. ఈసారి తాను 'డాక్టర్ ట్రంప్'గా కనిపించారు. 'ట్రంప్ డెరేంజ్‌మెంట్ సిండ్రోమ్ (టీడీఎస్)'కు చికిత్స సూచిస్తున్నట్లుగా రూపొందించిన వ్యంగ్య వీడియోను తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వైరల్ అవుతోంది.సుమారు 90 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియోలో ట్రంప్ తెల్లటి డాక్టర్ కోటు ధరించి కనిపిస్తారు. "మీకు లేదా తెలిసిన ఎవరికైనా టీడీఎస్ ఉందా? అయితే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేను డాక్టర్ ట్రంప్ దీనికి చికిత్స ఉంది" అంటూ వీడియో ప్రారంభమవుతుంది. అనంతరం తన చికిత్స వల్ల ప్రయోజనం పొందిన రోగుల అభిప్రాయాలంటూ కొన్ని కల్పిత దృశ్యాలను చూపించారు. అందుకు ట్రంప్ విధానాలను గతంలో బహిరంగంగా విమర్శించిన పలువురు హాలీవుడ్ నటులు, టెలివిజన్ వ్యాఖ్యాతల ఏఐ రూపాలను ఉపయోగించారు. వారంతా ట్రంప్ సూచించిన చికిత్సతో తమకు ప్రయోజనం కలిగినట్లు మాట్లాడుతున్నట్లుగా వీడియోలో చూపించారు.

ఖమేనీ అంత్యక్రియలు..
భారత మత గురువుల నివాళి

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 3: అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ అధికారిక అంత్యక్రియల కార్యక్రమాలు రేపు 4 నుండి 9 వరకు ఇరాన్‌లోని టెహ్రాన్, ఖోమ్, మషాద్ నగరాల్లో జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి భారతదేశం తరఫున ఒక ఉన్నత స్థాయి సర్వమత ప్రతినిధుల బృందం హాజరు కానుంది. అందులో భాగంగా హిందూ, సిఖ్ మత గురువులు నేడు ఖమేనీ మృత

దేహానికి నివాళులర్పించారు. ఇక ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమానికి వ్యక్తిగతంగా హాజరుకావాల్సిందిగా ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ భారత ప్రధాని నరేంద్ర మోడీకి అధికారికంగా ఆహ్వానం పంపినప్పటికీ.. ముందే ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనలు ఖరారు కావడం వల్ల ఆయన హాజరు కాలేకపోతున్నారు.

భారత ప్రభుత్వం తరఫున అధికారికంగా కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గరీతా, బీహార్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) సయ్యద్ అతా హస్నైన్ నేడు ప్రత్యేక విమానంలో ఇరాన్ బయలుదేరారు.వీరితో పాటు విదేశాంగ శాఖకు చెందిన ఉన్నతాధికారుల బృందం కూడా వెళ్తోంది. విపక్ష నేతలకు కూడా ఆహ్వానాలు అందగా.. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు స్థానంలో మాజీ కేంద్ర మంత్రి సల్మాన్ ఖుర్షీద్ ఇరాన్ వెళ్తున్నారు.

టోల్ ప్లాజా వద్ద పేలిన ఎల్పీజీ ట్యాంకర్..
ఐదుగురు దుర్మరణం

ఇయ్యాల్టి న్యూస్, వెబ్‌డెస్క్, జూలై 3: టోల్ ప్లాజా వద్ద ఓ ఎల్పీజీ ట్యాంకర్ పేలగా.. ఐదుగురు మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్ లోని కౌశాంబి జిల్లాలోని ఓ టోల్ గేట్ వద్ద జూన్ 26న ఈ ప్రమాదం జరిగింది. పెట్రోలియం గ్యాస్ లోడుతో వెళ్తున్న ట్యాంకర్ టోల్ బూత్ వద్ద నియంత్రణ కోల్పోయి బలంగా ఢీ కొట్టింది. దీంతో ట్యాంకర్ లో ఉన్న గ్యాసంతా లీకై.. క్షణాల్లోనే ఆ ప్రాంతమంతా వ్యాపించి మంటలు చెలరేగాయి. ఇందుకు సంబంధించిన 24 సెకన్ల వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.సీసీటీవీ నుంచి విడుదలై వైరల్ అవుతున్న వీడియోలో రెండు ట్యాంకర్లు టోల్ ప్లాజా వైపు వస్తున్నట్లు కనిపిస్తోంది. వాటిలో కాన్పూర్ నుంచి ప్రతాప్ గఢ్ వైపు వెళ్తున్న ఒక ట్యాంకర్ డ్రైవర్ దానిపై నియంత్రణ కోల్పోగా.. డివైడర్ ను ఢీ కొని టోల్ ప్లాజా పైకి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన వెంటనే ట్యాంకర్ నుంచి గ్యాస్ లీక్ అయి.. మరుక్షణమే విస్ఫోటనానికి దారి తీసింది.

పాకిస్థాన్‌లో ఘోర ప్రమాదం..

లోయలో పడ్డ బస్సు.. 40 మంది మృతి

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 3: పాకిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో ప్రయాణికులతో వెళుతున్న ఓ బస్సు అదుపుతప్పి లోతైన లోయలో పడిపోయింది. ఈ ఘటనలో 40 మంది మృతి చెందగా 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయాన్ని స్థానిక అధికారులు, రెస్క్యూ సిబ్బంది ధృవీకరించారు. రెస్క్యూ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. క్వెట్టా నుంచి ఇస్లామాబాద్‌కు బయలుదేరిన బస్సులో మొత్తం 48 మంది ప్రయాణికులు ఉన్నారు. బలూచిస్తాన్-ఖైబర్ పఖ్తున్‌ఖ్వా రాష్ట్రాల సరిహద్దులోని దానా సర్ ప్రాంతంలో బస్సు అదుపు తప్పి లోతైన లోయలోకి దూసుకెళ్లింది.

బలూచిస్తాన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి షాహిద్ రింద్ తెలిపిన వివరాల ప్రకారం.. ముందుగా మరో బస్సు మార్గమధ్యలో చెడిపోవడంతో అందులోని ప్రయాణికులను కూడా ఈ బస్సులోకి ఎక్కించారు. దీంతో బస్సు సామర్థ్యానికి మించి ప్రయాణికులతో నిండిపోయిందని తెలిపారు. అధిక లోడ్ కారణంగా డ్రైవర్ నియంత్రణ కోల్పోయి ప్రమాదం జరిగి ఉండొచ్చని ప్రాథమికంగా అధికారులు భావిస్తున్నారు. ఈ దుర్ఘటనపై బలూచిస్తాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగ్తి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

గుజరాత్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్ ఏర్పాటుకు కుట్ర.. 8 మంది అరెస్ట్..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 3: గుజరాత్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్ ఏర్పాటు కోసం ఉగ్రవాద సంస్థ జైష్-ఎ-మహ్మద్ చేసిన కుట్ర వెలుగులోకి వచ్చింది. గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్.. గుజరాత్, మధ్యప్రదేశ్‌లో 8 మందిని అరెస్ట్ చేసింది. గుజరాత్ ఏటీఎస్ అధికారులు గురువారం గుజరాత్‌లోని బనస్కాంత, పటాన్, నవ్‌సారితో పాటు పొరుగు రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లోని దేవాస్ ప్రాంతంలో ఏకకాలంలో దాడులు నిర్వహించి ఈ 8 మందిని అదుపులోకి తీసుకున్నారు.

నిందితులను అహ్మద్ గాజీవాలా, ఇబ్రహీం ఘాఘా, ముదస్సిర్ గాజీవాలా, జకారియా దురానీ, ముఫ్తీ ఫైజాన్ దౌవా, మహ్మద్ అమీన్ పాలన్‌పురి, మహ్మద్ అబ్దుల్ సాఫ్దీ, బిలాల్ దురానీ ఘాఘాగా గుర్తించారు. వీరిలో ముగ్గురు సిద్ధ్‌పూర్, చిఖ్లీలోని మతపరమైన విద్యాసంస్థలతో సంబంధం ఉన్నట్లు తేలింది. నిందితులంతా జైష్-ఎ-మహ్మద్ సంస్థ తరఫున యాక్టివ్‌గా పనిచేస్తూ.. గుజరాత్ వ్యాప్తంగా తమ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడానికి పని చేస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. అంతేకాదు.. ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతుగా రిక్రూట్‌మెంట్లు చేపట్టడానికి ప్లాన్ చేసినట్లు తేల్చారు.

ఇయ్యాల్టి న్యూస్
NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

అవ్వకు 72.. పోరనికి 22 ఏండ్లు.. వీళ్ల లవ్ స్టోరీ నెట్టింట రచ్చ రంబోలా!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 3:
"ప్రేమకు వయసుతో పనేముంది భాయ్.. మనసులు కలిస్తే ఖేల్ ఖతం" అని నిరూపించింది ఈ క్రేజీ జంట. డొమినికన్ రిపబ్లిక్‌కు చెందిన 22 ఏండ్ల డేనియల్ అనే పోరడు ఒక కేఫ్‌లో పని చేసేటోడు. కట్‌చేస్తే, అమెరికా నుండి టూర్‌కొచ్చిన 72 ఏండ్ల రియల్ ఎస్టేట్ కోటీశ్వరురాలు ఎలియనోర్ అనే అవ్వతో దోస్తీ కుదిరింది. కేఫ్‌లో మొదలైన ముచ్చట కాస్త.. లవ్‌గా మారి, మొన్న మయామిలో ఇద్దరూ గప్‌చుప్‌గా పెళ్లి కూడా చేసుకున్నారు..మధ్యలో 50 ఏండ్ల గ్యాప్ ఉన్నా.. "మా లవ్ పక్కా.. వయసు జస్ట్ నంబర్ అంతే" అంటూ ఈ కొత్త జంట తెగ మురిసిపోతోంది.

కానీ నెటిజన్లు మాత్రం ఊరుకుంటారా? "ఇది ప్యూర్ లవ్ బ్రదర్" అని కొందరు అంటుంటే.. "ఇదంతా అవ్వకున్న భారీ బ్యాంక్ బ్యాలెన్స్ కోసమే.. పోరడు గట్టి స్కెచ్చే వేసిండు!" అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో కామెంట్ల గత్తర లేపుతున్నారు. జనాలు ఏమనుకున్నా, ఈ వింత లవ్ స్టోరీ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 3:
అందాల ఆరబోతలో బాలీవుడ్ బ్యూటీ అవనీత్ కౌర్ తగ్గేదేలే అంటుంది. చిన్నప్పుడే పలు డ్యాన్స్ షోల్లో కంటెస్టెంట్‌గా ఇరగదీసిన అవనీత్ సినిమాల విషయం పక్కన పెడితే సోషల్ మీడియాలో మాత్రం ఈ బ్యూటీ బాగా ఫేమస్. ముఖ్యంగా గ్లామర్ స్ట్రీట్‌లో అవనీత్‌కి తిరుగేలేదు. బికినీ నుంచి ట్రెడిషనల్ వేర్ వరకూ ఏది వేసిన అందాల ఆరబోత మాత్రం కన్ఫార్మ్ అనేలానే ఉంటాయి అవనీత్ ఫొటోలు. తాజాగా కళ్లు చెదరిపోయేలా కవ్వించింది.

అవనీత్ కౌర్.. అందాల జాతరలో తగ్గేదేలే



తారా సుతారియా.. ఒంపు సొంపులతో అందం అదిరిందయ్యా!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 3:
ఈమె తారా సుతారియా. బాలీవుడ్ సెక్సీ హీరోయిన్. లేటెస్ట్ మూవీ 'మార్జావన్'లో అందాలు ఆరబోసినా.. పెద్దగా హిట్టవ్వలేదు. ఎందుకైనా మంచిదనీ ఫ్యాన్స్‌కి టచ్‌లో ఉండటం కోసం ఇలా హాట్ ఫొటోలు షేర్ చేస్తూ...

ఎద అందాలతో.. రఫ్ఫాడిస్తున్న రుహాణి శర్మ..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 3: హీరోయిన్ రుహాణి శర్మ తాజాగా ఎద అందాలతో రఫ్ఫాడిస్తున్న ఫొటోలు షేర్ చేసి వైరల్ అవుతుంది.

నాగార్జున చెక్కిన 'లెనిన్'..

ఈసారి హిట్ గ్యారెంటీ అంటారా?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 3: టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున వారసుల్లో ఒకరైన అఖిల్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఇప్పటికే చాలా సంవత్సరాలు అయింది. అయితే ఇప్పటివరకు ఆయనకు కెరీర్‌ను మలుపుతిప్పే స్థాయి సాలిడ్ విజయం మాత్రం దక్కలేదు. దీంతో అక్కినేని అభిమానులు ఎప్పటి నుంచో అఖిల్‌కు ఓ భారీ హిట్ రావాలని ఎదురుచూస్తున్నారు. తాజాగా అఖిల్ హీరోగా

నటించిన 'లెనిన్' చిత్రం జూలై 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి నిర్మాతల్లో నాగార్జున కూడా ఒకరు కావడంతో, ఈ సినిమాపై ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, అఖిల్‌కు మంచి విజయం అందించేందుకు తనవంతు కృషి చేశారని చాలా కాలంగా ప్రచారం జరుగుతోంది. తాజాగా అఖిల్ చేసిన వ్యాఖ్యలు కూడా అదే విషయాన్ని స్పష్టం చేశాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అఖిల్ మాట్లాడుతూ.. "నాగార్జున గారు ఈ సినిమాకు నిర్మాతగా మాత్రమే కాకుండా ప్రతి విషయంలో ఎంతో శ్రద్ధ చూపించారు.ఇక ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించగా, మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వం వహించారు. నాగార్జునతో పాటు సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మించారు.

సుతిమెత్తని అందాలతో.. సిమ్రాన్ చౌదరి..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 3:హీరోయిన్ సిమ్రాన్ చౌదరి తాజాగా సింపుల్ లుక్స్ లో తన అందాలతో క్యూట్ గా అలరిస్తున్న ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది.

ఆరుపదుల వయసులో ముచ్చటగా మూడో పెండ్లి..

డేట్ అనౌన్స్ చేసిన ఆమిర్ ఖాన్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 3: బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ బిగ్ షాకిచ్చారు. తాను ముచ్చటగా మూడోసారి పెళ్లి చేసుబోతున్నట్లు ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. గతంలో రెండుసార్లు పెళ్లి కాగా.. వారితో మనస్పర్థలు రావడంతో విడాకులు తీసుకుని విడిపోయారు. గత కొద్ది కాలం నుంచి ఆయన గౌరీ స్ప్రాట్ అనే ఫ్యాషన్, స్టైలిస్ట్‌తో డేటింగ్ చేస్తున్న విషయం తెలిసిందే. వీరిద్దరు పలు ఈవెంట్స్‌కు కూడా జంటగా హాజరవడంతో పాటుగా కొద్ది రోజుల క్రితమే తమ బంధాన్ని అధికారికంగా ప్రకటించారు. అంతేకాకుండా తన ప్రియురాలిని అందరికీ పరిచయం కూడా చేశారు. ఇక వీరి పెళ్లి వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. తాజాగా, ఈ విషయంపై ఆమిర్ ఖాన్ రియాక్ట్ అయి షాకింగ్ న్యూస్ వెల్లడించారు. ముంబైలో జరిగిన రాజ్‌కుమార్ హిరాణీ సినిమా స్క్రీనింగ్ వేడుకలో పాల్గొన్న ఆయన

మీడియాతో ఆమిర్ ఖాన్ మాట్లాడుతూ.. అవును, తనకు జులై 5న పెళ్లి జరుగుతోందని చెప్పారు. అది చాలా చిన్న వేడుక అని, ఇంట్లోనే రిజిస్టర్ మ్యారేజ్ చేసుకుంటున్నామని అన్నారు. జులై 5 తమకు ఎంతో ప్రత్యేకమైన రోజని, కేవలం రెండు కుటుంబాలు, కొందరు అత్యంత ఆప్తమిత్రులు, చిన్ననాటి స్నేహితులు మాత్రమే ఈ పెళ్లికి హాజరవుతున్నారని వివరించారు.

దంపతుల ప్రాణం తీసిన క్షణికావేశం.. రెండు కుటుంబాల్లో విషాదం..!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 3:
ఆర్థిక ఇబ్బందులు తాళలేక, కట్టుకున్న భార్యతో కలిసి ఓ భర్త రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న హృదయవిదారక ఘటన మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. దంపతులు. గత కొంతకాలంగా వీరు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. అప్పుల భారం పెరగడం, వాటిని తీర్చే మార్గం కనిపించకపోవడంతో జీవితంపై విరక్తి చెందారు. ఈ క్రమంలోనే గురువారం (జూలై 02) రాత్రి మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ సమీపంలోని రైల్వే ట్రాక్‌పైకి చేరుకుని, వేగంగా వస్తున్న రైలు కిందపడి ప్రాణాలు విడిచారు.సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. మృతుల వద్ద లభించిన ఆధారాల ఆధారంగా వారు వరంగల్ జిల్లాకు చెందిన దంపతులుగా గుర్తించి, సమాచారాన్ని వారి కుటుంబ సభ్యులకు చేరవేశారు. ప్రాథమిక విచారణలో ఆర్థిక ఇబ్బందులే ఈ ఘోరానికి ప్రధాన కారణంగా భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రవికుమార్, శిరీషల అకాల మరణంతో వారి సొంత గ్రామమైన పాపయ్యపేటలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.
ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు జరుపుతున్నారు.

క్షణికావేశంలో వారు తీసుకున్న ఈ నిర్ణయం రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన రవికుమార్ (32), శిరీష (28)

రూ.186 కుకీ దొంగతనం నింద:

ఫోర్డ్ కంపెనీకి షాకిచ్చిన 1.9 కోట్ల జీతగాడు!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 3:
ప్రముఖ అమెరికన్ ఆటోమొబైల్ దిగ్గజం ఫోర్డ్ , తమ సంస్థలో 11 ఏళ్లుగా పనిచేస్తున్న ఒక సీనియర్ ఉద్యోగిని చిన్న కారణంతో ఉద్యోగం నుంచి తొలగించి వివాదంలో చిక్కుకుంది. అయితే, సదరు ఉద్యోగి తన నిజాయతీని నిరూపించుకోవడమే కాకుండా, కంపెనీ ఇచ్చిన తిరుగు ఆఫర్‌ను తిరస్కరించి గట్టి సమాధానమిచ్చింది.అమెరికాలోని కెంటకీ ఫోర్డ్ ట్రక్ ఫ్యాక్టరీలో కర్ట్ క్రోమ్ (60) అనే వ్యక్తి సీనియర్ ఉద్యోగిగా పనిచేసేవారు. ఆయన వార్షిక జీతం సుమారు వి200,000 (దాదాపు రూ. 1.9 కోట్లు) .ఒకరోజు పని మధ్యలో రక్తంలో చక్కెర స్థాయిలు (షుగర్ లెవెల్స్) పడిపోవడంతో, క్యాంటీన్ కియోస్క్‌లో 1.95 డాలర్లు (సుమారు రూ. 186) విలువైన కుక్కీ కొనుక్కుని తిన్నారు. అయితే ఆయన దొంగతనం చేశారంటూ ఫోర్డ్ యాజమాన్యం తక్షణమే ఉద్యోగంలోంచి తొలగించింది.

"ఏడాదికి రూ. 1.9 కోట్లు సంపాదించే నేను రూ. 186 కోసం దొంగతనం చేస్తానా?" అని ప్రశ్నించిన క్రోమ్, చేయని తప్పుకు క్షమాపణ చెప్పేందుకు నిరాకరించారు. తన బ్యాంక్ స్టేట్‌మెంట్ పరిశీలించగా అందులో కుకీ కోసం డబ్బులు కట్టినట్లు తేలింది. చివరకు క్యాంటీన్ ఆపరేటర్ (అరామార్క్ సంస్థ) కూడా క్రోమ్ డబ్బులు చెల్లించాడని అధికారికంగా ధ్రువీకరించింది.తమ తప్పు తెలుసుకున్న ఫోర్డ్ యాజమాన్యం క్రోమ్‌ను తిరిగి విధుల్లోకి చేరాలని కోరింది. కానీ, అప్పటికే అవమానాన్ని తట్టుకుని నిలబడ్డ క్రోమ్‌కు తన ఇంటికి దగ్గరలోనే అంతకంటే మెరుగైన ఉద్యోగం లభించింది.ఫోర్డ్‌లో గంటకు వి48 సంపాదించిన క్రోమ్.. ఇప్పుడు కొత్త ఉద్యోగంలో గంటకు వి52.51 జీతం, అదనంగా వి10 బోనస్‌తో చేరి అవమానించిన కంపెనీకి గట్టి బుద్ధి చెప్పారు.

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396